క్లుప్తంగా

నేడు శ్రీరాం కాలనీలో బోనాలు



పోచమ్మ ఆలయం వద్ద ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న కమిటీ సభ్యులు

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీలోని శ్రీరాం కాలనీలో ఈ నెల 9వ తేదీన బోనాలు నిర్వహించనున్నారు. కాలనీలోని పోచమ్మ, ముత్యాలమ్మ ఆలయాలను ముస్తాబు చేశారు. భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు కపిల్ గౌడ్, శ్రీధర్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, మనోజ్ కుమార్, నంద కిశోర్ ఏర్పాట్లు చేశారు.

రక్తదానం

పహాడీషరీఫ్: దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా మామిడిపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌టీపీ రాష్ట్ర యువజన విభాగం కో–ఆర్డినేటర్ గుర్రని సుమన్ గౌడ్ రక్తదానం చేశారు. అంతకుముందు పార్టీ కార్యకర్తలతో కలిసి వైఎస్ఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్ఆర్ భౌతికంగా లేకపోయినప్పటికీ, ఆయన విజయవంతంగా అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రజల హృదయాలలో సుస్థిరం స్థానం సంపాదించారన్నారు.

వన మహోత్సవం



పాల్గొన్న విద్యార్థులు

బడంగ్‌పేట్: నాదర్‌గుల్ స్ఫూర్తి ఇంజనీరింగ్ కాలేజీలో శనివారం వన మహోత్సవం కార్యక్రమాన్ని విద్యార్థులు నిర్వహించారు. కళాశాలలో మొక్కలు నాటిన విద్యార్థులు.. గ్రామాలకు వెళ్లి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. మొక్కలు లేనిదే మానవ జీవన గగనమని అన్నారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శిఎస్.జగన్మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా. వి.వెంకటకృష్ణ, డీన్ డా.కన్నన్, హెచ్‌ఓడీలు, ఆధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కృష్ణనాయక్‌కు సన్మానం



కృష్ణనాయక్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కందుకూరు: మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మూడోసారి ఎన్నికైన కృష్ణనాయక్‌ను ముచ్చర్ల కాంగ్రెస్ నాయకులు శనివారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి నాయక్ వెంట నడుస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చేగూరి మల్లేష్, బి.సుధాకర్, ఎం.నరసింహా, మహేశ్, నిరంజన్‌గౌడ్, అజయ్‌కుమార్, సురేష్, బాలరాజ్, అంజి, మల్లేష్, రాజు పాల్గొన్నారు.

మోదీ సభకు తరలిన కాషాయ శ్రేణులు



వరంగల్ సభకు తరలిన బీజేపీ నాయకులు

బడంగ్‌పేట్: వరంగల్‌లో రాష్ట్ర బీజేపీ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా ప్రధాని మోదీ పాల్గొన్నారు. వరంగల్ సభను విజయవంతం చేసేందుకు బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జీ అందెల శ్రీరాములు యాదవ్ ఆధ్వర్యంలో కాషాయ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గసభ్యులు కడారి జంగయ్య, కన్వీనర్ ఏల్మేటి దేవేందర్‌రెడ్డి, ఎంపీపీ మందజ్యోతి పాండు, వెంకట్‌రెడ్డి, లింగం యాదవ్, అమరేందర్‌రెడ్డి, భూమిరెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

సత్ప్రవర్తన కలిగి ఉండాలి



రౌడీషీటర్లకు సూచనలు చేస్తున్న సీఐ

ఆమనగల్లు: ఆమనగల్లు పోలీసు సర్కిల్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఆమనగల్లు సీఐ జె.వెంకటేశ్వర్లు కోరారు. రౌడీ షీటర్లు క్రిమినల్ కేసుల్లో పాల్గొంటే.. పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. శనివారం రౌడీ షీటర్లకు సీఐ కౌన్సిలింగ్ ఇచ్చారు. సత్ప్రవర్తనతో ఉంటే వారిపై ఉన్న రౌడీషీట్ మూసివేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో ఆమనగల్లు ఎస్ఐ సుందరయ్య పాల్గొన్నారు.

సతతం...హరితం

- కురుస్తున్న వర్షాలు..
- మొక్కలు నాటేందుకు సన్నాహాలు
- ఈ సారీ భారీ లక్ష్యం
- పట్టణ ప్రకృతి వనాల ఏర్పాటు

తుక్కుగూడ: అంతరించిపోతున్న అడవులకు పునరుజ్జీవం పోయడం.. పర్యావరణ సమతుల్యతను కాపాడటమే లక్ష్యంగా ప్రభుత్వం హరితహారం పథకం చేపట్టింది. 8వ విడుత హరితహారంలో భాగంగా తుక్కుగూడ మున్సిపాలిటీలో మొక్కలు నాటుతున్నారు. లక్షకు పైగా మొక్కలు నాటేలనే లక్ష్యాన్ని అధికారులు నిర్దేశించుకున్నారు. ఇప్పటికే ప్రభుత్వ భూములు, ఖాళీ స్థలాలు, చెరువుగట్లతో పాటు శ్రీశైలం జాతీయ రహదారి, ఎయిర్‌పోర్ట్ రోడ్డుకు ఇరువైపులా ఖాళీ స్థలాలను గుర్తించారు. ముఖ్యంగా కానుగ, వేప, రావి, జమ్మి, తదితర మొక్కలతో పాటు, పూల మొక్కలను నాటుతున్నారు.

ఇంటింటా మొక్కలు పంపిణీ

మున్సిపాలిటీలోని 15 వార్డుల్లో జామ, బొప్పాయి, అల్ల నేరేడు, ఉసిరి, దానిమ్మ, పూల మొక్కలను పంపిణీ చేశారు. అలాగే రావిర్యాలలో 02, దేవేందర్‌నగర్ కాలనీ హౌసింగ్ బోర్డు కాలనీలో 01, ఇమామ్‌గూడలో 01 పట్టణ ప్రకృతి వనాలను ఏర్పాటు చేయనున్నారు. హెచ్‌ఎండీఏ, అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్నారు.



ఇమామ్‌గూడ నర్సరీలో నాటడానికి సిద్ధంగా ఉన్న మొక్కలు

బాధ్యతగా మొక్కలు పెంచాలి



హరితహారంలో భాగంగా మున్సిపాలిటీలో లక్ష పైగా మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇంటింటా మొక్కల పంపిణీతో పాటు ఖాళీ స్థలాలను గుర్తించి మొక్కలు నాటాలని నిర్ణయం తీసుకున్నాం. ప్రస్తుతం మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగుతోంది. ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి పెంచాలి.

– బి.వెంకట్రామ్, మున్సిపల్ కమిషనర్, తుక్కుగూడ

మహేశ్వరంలో గులాబీ జెండా ఎగరేస్తాం



మహేశ్వరం: మంత్రి సబితారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నేతలు

- సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం
- మంత్రి సబితారెడ్డి
- మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

మహేశ్వరం: వచ్చే ఎన్నికల్లో మహేశ్వరంలో గులాబీ జెండాను ఎగురేస్తామని మంత్రి సబితారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని గంగారం గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బీజేపీ, కాంగ్రెస్ ఎన్ని కుట్రలు పన్నినా.. అంతిమ విజయం బీఆర్ఎస్‌దేనని జోస్యం చెప్పారు. కర్ణాటక ఎన్నికల తర్వాత దేశంలో, రాష్ట్రంలో బీజేపీ గ్రాఫ్ పడిపోయిందన్నారు. నియోజకవర్గంలో తాను చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్‌లో చేరిన నాయకులకు అధిక ప్రాధాన్యత ఇస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు చంద్రయ్య, గంగారం సర్పంచ్ సాలీ వీరా నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంగోత్ రాజు నాయక్, పాండు నాయక్, మునగపాటి నవీన్, సుధీర్ గౌడ్, రవీనా పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ ఓ వరం

కందుకూరు: సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఓ వరంలాంటిదని విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి అన్నారు. మండలంలోని అగర్‌మియాగూడకు చెందిన అమృతమ్మకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.55 వేల చెక్కును శనివారం మంత్రి తన కార్యాలయంలో బాధితురాలు కుటుంబీకులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ఆపదలో ఉన్న వారికి ఇలాంటి పథకాలతో సీఎం కేసీఆర్ ఆసరాగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి, జంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

తుక్కుగూడ: ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత కలుగుతుందని మంత్రి సబితారెడ్డి పేర్కొన్నారు. శనివారం మంఖాల్ పారిశ్రామికవాడలో క్రైస్తవ సమాదులు తోటను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శాంతి, కరుణ, ప్రేమ, సేవ అన్న జీసస్ బోధనలతో సమాజంలో శాంతి నెలకొంటుందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో క్రిస్టియన్ మైనారిటీల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. క్రైస్తవుల ఆత్మగౌరవం కోసం రూ.10 కోట్లతో ఉప్పల్ భగాయత్ క్రిస్టియన్ భవనాన్ని నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకర్గంలో కూడా భవనాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్రామ్, కౌన్సిలర్లు సుమన్, రవినాయక్, లావణ్య, తేజస్విని, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు లక్ష్మయ్య యాదవ్, నాయకులు రాజు, శ్యామేల్ రాజు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

బుట్టి బాల్‌రాజు



కార్మికుల సమ్మెలో మాట్లాడుతున్న సీఐటీయూ, సీపీఎం నాయకులు

కందుకూరు: పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజు, సీపీఎం మండల కార్యదర్శి బీ శ్రీనివాస్ విమర్శించారు. పంచాయతీ కార్మికులు సమ్మె శనివారానికి మూడో రోజుకు చేరింది. కార్మికులనుద్దేశించి నేతలు మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా గ్రామాల్లో పారిశుధ్యం పనులు చేస్తున్నా వారి బతుకుల్లో మార్పులేదన్నారు. కేసీఆర్ అధికారంలోకి రాకముందు పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు గాలికి వదిలేశారని నేతలు తప్పుబట్టారు. కారోబార్లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కారోబార్లు బాల్‌రాజ్‌గౌడ్, శ్రీధర్‌రెడ్డి, దశరథ, డి.శ్రీధర్, మహేందర్, చంద్రయ్య, ముత్యాలు, కార్మికులు లింగమ్మ, యాదమ్మ, భారతమ్మ, కలమ్మ, కమలమ్మ, హంసమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య, న్యాయ సలహా శిబిరం



శిబిరంలో వైద్యులు

మీర్‌పేట: అవేర్ సంస్థ ఆధ్వర్యంలో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శనివారం ఉచిత వైద్య, న్యాయ సలహా శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఎల్‌బీనగర్ కామినేని ఆసుపత్రి వైద్యులు నవ్యారెడ్డి, మేఘన, లిక్య, స్రవంతి 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారని తెలిపారు. అనంతరం న్యాయవాది వీ లక్ష్మణశర్మ, అవేర్ సంస్థ న్యాయ సలహాదారు క్రాంతికిరణ్, రాధాకృష్ణ, రాజశేఖర్‌రెడ్డి ఉచిత న్యాయ సలహాలిచ్చారు. ఈ కార్యక్రమంలో అవేర్ డైరెక్టర్ జ్యోతి, మేనేజర్ వెంకన్న, ఆలయ కమిటీ అధ్యక్షుడు పి.శ్రీరామచంద్రగుప్తా, కోశాధికారి జి.వెంకన్నగుప్తా, ప్రధాన కార్యదర్శి జి.సురేష్ గుప్తా పాల్గొన్నారు.

రాష్ట్ర సాధనలో ఏబీవీపీది కీలక పాత్ర

అక్కారి మహేశ్



బాలాపూర్ చౌరస్తాలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న ఏబీవీపీ నాయకులు

మీర్‌పేట: రాష్ట్ర సాధనలో ఏబీవీపీ కీలక పాత్ర పోషించిందని ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు అక్కారి మహేశ్ తెలిపారు. 75వ జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా శనివారం బాలాపూర్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీనుద్దేశించి మహేష్ మాట్లాడారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో అనేక విజయాలు సాధించామని తెలిపారు. తెలంగాణ సస్యశ్యామల యాత్ర, విద్యార్థి రణభేరి, తెలంగాణ విద్యార్థి మహాపాదయాత్ర లాంటి ఎన్నో ఉద్యమాలకు ఏబీవీపీ ఊపిరి పోసిందని గుర్తుచేశారు. విద్యార్థి వ్యతిరేక విధానాలపై ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమాన్, గంగాధర్, సందీప్, సుమన్, శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్: ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయమని, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని మైసిగండికి చెందిన మోత్యానాయక్‌కు రూ.1లక్ష, ముద్విన్ గ్రామానికి చెందిన అలివేలుకు రూ.29 వేలు, శివలీలకు రూ.15 వేలు, మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లికి చెందిన ఆంజనేయులుకు రూ.36 వేలు, తలకొండపల్లి మండలం రాంపూర్‌కు చెందిన జంగయ్యకు రూ. 12 వేలు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు మంజూరయ్యాయి. శనివారం ఎమ్మెల్సీ నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆపదలో ఉన్న నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు మోత్యానాయక్, రమేశ్, సురేందర్‌రెడ్డి ఆయా మండలాల నాయకులు ఉన్నారు.

ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన వైఎస్సార్

డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి

మీర్‌పేట: వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజా సంక్షేమపథకాలతో పాటు ఉమ్మడి రాష్ట్రాభివృద్ధికి ఎంతో కృషి చేశారని డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి కొనియాడారు. శనివారం వైఎస్సార్ జయంతి సందర్భంగా మందమల్లమ్మ చౌరస్తాలోని వైఎస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నర్సింహారెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల గుండెల్లో వైఎస్ఆర్ చెరగని ముద్ర వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవగోని కృష్ణ, ఎరుకల వెంకటేష్‌గౌడ్, పందుల వెంకటేష్‌గౌడ్, చల్లా బాల్‌రెడ్డి, సిద్దాల శ్రీశైలం, కీసర యాదిరెడ్డి, ఏడుదొడ్ల సురేందర్‌రెడ్డి, ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, మురళీగౌడ్, ఐతరాజు భాస్కర్ పాల్గొన్నారు.

వైఎస్ఆర్ సేవలను ఈతరం మర్చిపోదు

బడంగ్‌పేట్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ సేవలను ఈతరం ప్రజలు మరచిపోలేరని బడంగ్‌పేట కార్పొరేషన్ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. అల్మాస్‌గూడలోని వైఎస్ విగ్రహం వద్ద కేక్ కట్‌చేసి అనంతరం ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పారిజాత మాట్లాడుతూ ఇప్పటికీ వైఎస్ఆర్‌ను ప్రజలు గుండెల్లో పెట్టుకుని దేవుడిలా పూజిస్తున్నారని తెలిపారు. కార్పొరేటర్లు కొత్త మనోహర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సంతోషి, మనోహర్, బాలు నాయక్, మహిళా అధ్యక్షురాలు అమృతనాయుడు, జంగయ్య, జైహింద్‌కుమార్, ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, శ్రీదర్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, అంజియాదవ్, లక్ష్మారెడ్డి, జగన్, బాలకృష్ణ, ప్రతాప్‌రెడ్డి, నరహరి, సుధాకర్‌రెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.



మీర్‌పేట: వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న చల్లా నర్సింహరెడ్డి



బడంగ్‌పేట్: అల్మాస్‌గూడలో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పేదల అభ్యున్నతికి..

మహేశ్వరం: దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల అభ్యున్నతికి నిరంతరం కృషి చేశారని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొత్త మనోహర్‌రెడ్డి ప్రశంసించారు. అంబేద్కర్ చౌరస్తాలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ హయాంలో ప్రజాకర్షణ పథకాలను అమలు చేశారని కొనియాడారు. మహేశ్వరం నియోజకవర్గాన్ని ఏర్పాటు చేసి అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్, మహేశ్వరం పట్టణ అధ్యక్షుడు అల్లె కుమార్, నాయకులు చేపంగి ప్రవీణ్, లాజర్, అంజయ్య, నారాయణ, జంగయ్య, నర్సింహ పలువురు పాల్గొన్నారు.

నాగారంలో..

వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి దశరథ పేర్కొన్నారు. శనివారం నాగారం గ్రామంలో వైఎస్ఆర్ 74వ జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దశరథ మాట్లాడుతూ వైఎస్ఆర్ మృతి పేదలకు, కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటన్నారు. ఆయన ఆశయాల కోసం అందరూ కృషి చేయాలని సూచించారు.

కందుకూరులో..

కందుకూరు: దివంగత మాజీముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని కాంగ్రెస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అజీజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ లేని లోటు తీరనిదని, ఆయన చేసిన సేవలు మరువలేనివని నేతలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ అఫ్జల్‌బేగ్, సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తుల వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రశాంత్, మాజీ ఉప సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జగదీష్, నాయకులు వి.బాబు, కృష్ణ, ప్రభాకర్, నిజాం, అనిల్, జహంగీర్, అల్లాజీ పాల్గొన్నారు.



మహేశ్వరం: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు



కందుకూరు: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు